TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 11 గురువారం, ఫిబ్రవరి 05, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన జయశంకర్ జాతిపిత


- మిర్యాలగూడ ప్రజాపాలన
- ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైనమంత్రులుఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్



**మిర్యాలగూడ:** గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్?కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిప డ్డారు. మీ జాతికి పిత కావచ్చన్న ఆయన మీతో ప్రజలకు ఏం పని అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్‌రావు, కేటీఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సిందన్నారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్ రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రె స్‌కు ఎదురే లేదని తమ విజయాన్ని అడ్డుకోలేరని చెప్పారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన అనర్హత పిటిషన్ కొట్టివేత

- ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్



**జగిత్యాల :** జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్‌కు ఊరట లభించింది. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొట్టేశారు. సంజయ్?పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. దానిని కొట్టేస్తూ స్పీకర్ తీర్పును వెలువరించారు. పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవని సభాపతి పేర్కొన్నారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పును వెలువరించారు. సంజయ్‌కుమార్‌తో కలిపి ఇప్పటివరకు 8 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు కొట్టివేశారు.నేను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే : తనపై బీఆర్ఎస్ నాయకులు దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై స్పీకర్ తీర్పు వెలువరించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని ఆయన స్పష్టం చేశారు. నెలకు రూ.5వేలు ఆ పార్టీకి కట్ అవుతున్నట్లుగా తెలిపారు. బీఆర్ఎస్ అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్? తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు పెట్టి, విప్ జారీ చేస్తే మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరించారు. జగిత్యాలకు నిధుల కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని తెలిపారు. సీఎం కలిసి కండువా కప్పగానే తన ఆస్పత్రిపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయన్నారు. వివరణ చెప్పుకునేందుకు బీఆర్ఎస్ నాయకత్వం తనకు చిన్న అవకాశం కూడా ఇవ్వలేదన్నారు.


## మున్సిపల్ ప్రచారానికి పవన్ కల్యాణ్

### - బీజేపీకి మద్దతు ప్రకటించిన జనసేనాని



**హైదరాబాద్ :** తెలంగాణ పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్ ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 7,9 తేదీల్లో బీజేపీ అభ్యర్థుల తరఫున మున్సిపాలిటీల్లో ప్రచారం చేసేందుకు ఆయన తెలంగాణ రానున్నారు. ఈ విషయాన్ని జనసేన కేంద్ర కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన రూట్?మ్యాప్?ను త్వరలో ప్రకటించనున్నారుపవన్? కల్యాణ్?తో తెలంగాణ బీజేపీ నేతల భేటీ : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈసారి అత్యధిక స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. ఓవైపు పార్టీ శ్రేణులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొస్తూ మరోవైపు ప్రముఖులతో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్? కల్యాణ్?ను తెలంగాణ బీజేపీ నేతలు కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లుగా తెలిసింది.పురపాలక ఎన్నికల్లో బీజేపీకి పవన్? కల్యాణ్ మద్దతు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్? రావులు మంగళవారం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్?తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లుగా ఆ పార్టీ నేతలు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరఫున బీజేపీకి సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లుగా పవన్ స్పష్టం చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏపీలో కూటమి ధర్మాన్ని ఏవిధంగానైతే పాటిస్తున్నారో ఇక్కడ కూడా అదే స్ఫూర్తితో బీజేపీ విజయానికి జనసేన సైనికులు కృషి చేస్తారని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. బీజేపీ అభ్యర్థుల గెలుపునకు రాష్ట్రంలో పర్యటించేందుకు, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు పవన్ సానుకూలంగా స్పందించారని రామచందర్ రావు వెల్లడించారు.లేఖ విడుదల చేసిన జనసేన పార్టీ : మరోవైపు బీజేపీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు జనసేన కేంద్రకార్యాలయం కూడా ఓ లేఖను విడుదల చేసింది. తెలంగాణలో జరగబోయే పురపాలక ఎన్నికల ప్రచారంలో జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లుగా అందులో పేర్కొంది. ఫిబ్రవరి 7,8 తేదీల్లో పలు మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదల కావాల్సి ఉంది. సినీనటుడిగా, రాజకీయనేతగా పవన్‌కు ఉన్న చరిష్మాను బీజేపీ ఉపయోగించుకోవాలని భావిస్తోంది ఈ నేపథ్యంలోనే పురపాలక ఎన్నికల్లో ఆయనతో ప్రచారం చేయించాలని నిర్ణయించినట్లుగా తెలిసింది.

## జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఆన్సర్ కీ విడుదల



**న్యూఢిల్లీ4:** జేఈఈ మెయిన్స్-2026 సెషన్-1 పరీక్షకు సంబంధించిన ఆన్సర్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధవారం విడుదల చేసింది. డైరెక్ట్‌గా జేఈఈ మెయిన్స్ ఆన్సర్ కీ ద్వారా ఈ విండో నేటి నుంచి అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరించింది. ఫిబ్రవరి 6వ తేదీన ఈ విండో క్లోజ్ అవుతుందని అభ్యర్థులకు స్పష్టం చేసింది. అనంతరం ఈ విండో 2 నుంచి 3 రోజులు తెరిచి ఉంటుందని వివరించింది. ఈ సమయంలో అభ్యర్థులు తాత్కాలిక సమాధాన కీని సవాల్ చేసుకోవచ్చని.. అందుకు ప్రతి ప్రశ్నకు రూ.200 చెల్లించాలని అది కూడా ఆన్‌లైన్‌లోనే చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సబ్జెక్ట్ నిపుణులు అన్ని ప్రశ్నలను పరిశీలించి.. తుది సమాధానానికి సంబంధించిన కీని ప్రకటిస్తారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేర్కొంది.

## క్యాన్సర్ మరణశాసనం కాదు శరీరం చెప్పే మాట వినాలి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం
- వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు
- ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యం
- కిమ్స్ ఆసుపత్రి కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి



**సికింద్రాబాద్ :** క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదు. అది మన జీవన విధానంలో మనతోనే మొదలువుతుందన్నారు" పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలన్నారు. ముందస్తు జాగ్రత్త అవసరం : క్యాన్సర్ అనగానే జీవితం ముగిసినట్లే అంతా అనుకుంటున్నారని, కానీ ఇక్కడ ఇంత మంది క్యాన్సర్ వ్యాధిని జయించిన వారిని చూస్తుంటే డాక్టర్లు ఎంతో కష్టపడుతున్నారో అర్థమవుతుందని చిరంజీవి అన్నారు. క్యాన్సర్ అనేది మనకు మరణశాసనం కాదు ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్?ని కూడా జయించి సాధారణ జీవితాన్ని అస్వాదించవచ్చన్నారు. ఇక్కడ ఎంతో మంది చిన్నారులను కూడా చూస్తున్నామని వారి కూడా క్యాన్సర్ బారిన పడ్డారంటే ఎంతో బాధగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కూడా ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని, ఆయా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులు సంప్రదించాలని చిరంజీవి సూచించారు."గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. అప్పుడే వైద్యులు దాన్ని నివారించగలిగారు. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలి"

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్



**న్యూఢిల్లీ:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగగమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్న ట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేరొ ్కన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు.జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2017 మార్చి నుంచి 2022 మార్చి వరకూ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వంలో రెండోసారి క్యాబినెట్ మంత్రిగా సింగ్ నియమితులయ్యారు. మున్సిపల్ పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు.

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04:** తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు నితిన్ నబీన్.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగా నికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజు లు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

## ఉగాది రోజున ఘనంగా గద్దర్ అవార్డుల పంపిణీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. (బుధవారం) సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు.కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు.

# నాకు ఓటు వేసి ఆశీర్వదించండి

**- కాంగ్రెస్ పార్టీ 1వార్డు అభ్యర్థి మల్లం ప్రవీణ అనిల్**



**దోర్నకల్ :** డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించండి అధికారం అంటే కుర్చీ కాదు అనే ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ప్రజల మధ్యలో ఉండే నాయకురాలు అని కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు అభ్యర్థి మల్లం ప్రవీణ్ అనిల్ అన్నారు బుధవారం డోర్నకల్ మున్సిపాలిటీలో ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్లకు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రతి ఇంటిని తట్టి సమస్య పరిష్కరించడమే దిశగా ముందుంటానని భరోసా కల్పిస్త అని కోరారు ఈ ప్రచారంలో భాగంగా ,యండి ఫరీద్ మైనార్టీ నాయకులు , వరలక్ష్మి సింగిల్ విండో డైరెక్టర్, రామకృష్ణ ,పర్జానా బేగం వార్డ్ మెంబర్ , రెడ్డి పైన భాస్కర్ , అశోక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నార

# విజయవంతమైన కంటి పరీక్ష శిబిరం



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా అధ్యక్షుడు ఏ సత్య ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలోదాదాపు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 40 మందికి కంటి ఆపరేషన్ ఉచితంగా మరియు రవాణా సదుపాయము వారికి భోజనం మరియు మందులు కంటి అధలు ఉచితముగా ఈవ్వబడునువీరిని మహబూబ్నగర్ రామ్ రెడ్డి లైన్స్ కంటి ఆస్పత్రికి బస్సులో తీసుకెళ్లడం జరిగినది ఈ కార్యక్రమలో డాక్టర్ జ్యోతి మరియు లైన్ సీనియర్ సభ్యులు జోన్ ఛైర్మన్ జైపాలరెడ్డి డాక్టర్ శ్రీరామ్ ఎస్ రమేష్ రావ్ కట్టవేంకటేష్ అంబాధస్ రమేష్ పాల్గొన్నారు..

# సీఎం కప్ మండల స్థాయి క్రీడలు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల కేంద్రంలో. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరులో ఘనంగా జరుపుకోవడం జరిగింది మండలంలోని క్రీడాకారులు కబడ్డీ ఖో ఖో వాలీబాల్ క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది ఎంపిక అయిన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారు అని రాకేష్ శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్. దండు జనార్దమ్మ. ఉప సర్పంచ్ పెద్దింటి రాజు.ఎమ్మార్వో ఎంపీడీవో ఏఎస్ఐ మాగనూర్ మండల అధ్యక్షులు. ఆనంద గౌడ్ బాబు రెడ్డి ఇంచార్జి ఎడ్మాస్టర్ టీఎస్ యుటిఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి తదితరులు గ్రామ యువకులు పాల్గొన్నారు

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ.

**సంగారెడ్డి, ఫిబ్రవరి 04,మన మహతి న్యూస్:**
ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది.'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్-ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను



అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు.ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు.డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నన్ను గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా





**6 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడేటి రాజకుమారి హరినాథ్ బాబు**డోర్నకల్ మున్సిపాలిటీలో నన్ను గెలిపిస్తే 6 వార్డును అన్నిరంగంలో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజకుమారి హరినాథ్ బాబు డోర్నకల్ ప్రజలకు హామీ ఇచ్చారు బుధవారం డోర్నకల్ మున్సిపాలిటీ 6 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా నేను కృషి చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి పేదలకు అండగా నిలుస్తాడని ఆమె అన్నారు ఇంటింటికి తిరిగి నాకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రతి ఇంటిని తట్టి సమస్యను పరిష్కరించడమే దిశగా ముందుంటానని భరోసా ఇస్తున్నానని అన్నారు ఈ ప్రచారంలో, తేజ సంధ్యారాణి రమేష్ ,సుమీర్ చంద్ జైన్, తారాచంద్ ,రాము ,వాంకుడోత్ వీరన్న, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్టీ మోసం చేసింది. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి

**- కన్నీరు పెట్టుకున్న 2వ వార్డ్ అభ్యర్థి సాయి భాష.**









**సంగారెడ్డి, ఫిబ్రవరి 04,మన మహతి న్యూస్:**
సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికలలో 2వ వార్డ్ నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్ తనకే ఇస్తామని చివరి నిమిషం వరకూ హామీ ఇచ్చి, చివరికి మరొకరికి కేటాయించడం పార్టీ మోసమేనని 2వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి భాష తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మూడో తేదీ మధ్యాహ్నం 2 గంటల 40 నిమిషాల వరకూ కూడా "టికెట్ నీకే" అని పార్టీ నేతలు చెప్పారని, కానీ ఆ తరువాత అకస్మాత్తుగా మరో వ్యక్తికి బీఫాం ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ ఘటనతో తీవ్రంగా మనస్తాపం చెందిన సాయి భాష మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు.
సంగారెడ్డిలో రాజకీయాలు ఎంత నీచ స్థాయికి దిగజారాయో ఈ సంఘటనే నిదర్శనమని ఆయన విమర్శించారు. డబ్బు లేదన్న ఒక్క కారణంతోనే తనకు బీఆర్ఎస్ పార్టీ బీఫాం ఇవ్వలేదని ఆరోపించారు.పార్టీ తనకు అన్యాయం చేసినా,ప్రజలు మాత్రం అన్యాయం చేయరని సాయి భాష విశ్వాసం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతూ,2వ వార్డ్‌లో గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఓటు వేసి తనను ఆదరించాలని ఆయన కన్నీటి పర్యంతమై కోరారు.

# తిరువూరులో భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-బరాత్ పర్వదిన వేడుకలు



**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.5 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో ముస్లిం సోదరులు షబ్-ఏ-బరాత్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పవిత్ర షాబాన్ మాసంలో వచ్చే ఈ మహత్తర రాత్రిని పురస్కరించుకొని పట్టణంలోని మసీదులు ప్రార్థనలతో మార్మోగాయి.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రాత్రంతా జాగారం చేస్తూ ప్రత్యేక నమాజులు నిర్వహించారు. అల్లాహ్ కరుణాకటాక్షాలు లభించాలనే ఆకాంక్షతో పాటు పాప విముక్తి కోసం సామూహిక ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా మత గురువు రిజ్వీ మాట్లాడుతూ,షబ్-ఏ-బరాత్ రాత్రిలో భక్తితో ప్రార్థించే వారిని అల్లాహ్ క్షమించి తన దయను ప్రసాదిస్తాడని సందేశం ఇచ్చారు.
ఈ పర్వదినం ఆత్మశుద్ధికి,పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సూర్యదేవర శివప్రసాద్

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని విశ్రాంత ఉపాధ్యాయుడి గా మీ అందరికీ పరిచయం ఉన్న సూర్యదేవర శివప్రసాద్ అను నేను 38వ డివిజన్ నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కమలం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించిన యడల 38వ డివిజన్‌లో వీధి కుక్కల బెడద లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తానని,అర్హులు ఐన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తా నని,భూ భారతి ద్వార భూ సమస్యలు తక్షణం పరిష్కారం చేసే ఏర్పాటు చేస్తానని,త్రాగునీటి సమస్యకు ముగింపు గా ప్రతిరోజు కార్పొరేషన్ నీళ్ళు వచ్చే ఏర్పాటు కు కృషి చేస్తానని,వీధి లైట్లు మరియు డ్రైనేజ్ సమస్యలకు తక్షణ చర్యలు తీసుకుంటానని,వారానికి రెండు సార్లు డ్రైనేజ్ శుభ్రం చేయిస్తానని,ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్త సేకరణ చేయించి శుభ్రమైన డివిజన్ గా మార్చడమే తన లక్ష్యం అని,నిరుద్యోగ యువతకు బ్యాంకు రుణాలు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు.నెలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం,పిల్లలకు పార్క్ మరియు మినీ ఓపెన్ జిమ్ ఏర్పాటు,అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి ప్రజలకు భద్రత కలిగిస్తా,ఇంటి పర్మిషన్ మునిసిపల్ సమస్యలుఆలస్యం లేకుండా తక్షణ పరిష్కారం చేస్తా అని ఆయన ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు.



# యూకేఆర్ఐ అంతర్జాతీయ సింపోజియానికి ఐఐటీ హైదరాబాద్ ఆతిథ్యం

**- పందొమ్మిదవ శతాబ్ద అధ్యయనాలకు దక్షిణ ఆసియాలో తొలి పరిశోధనా వేదిక ప్రారంభం.**





**సంగారెడ్డి,ఫిబ్రవరి 04,మన మహతి న్యూస్:** భారతీయ సాంకేతిక సంస్థ హైదరాబాద్ అంతర్జాతీయ విద్యా రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. "ట్రాన్స్‌నేషనల్ ఎన్‌కౌంటర్స్ ఇన్/త్రూ సౌత్ ఆసియా" అనే శీర్షికతో యూకే రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ మద్దతుతో పందొమ్మిదవ శతాబ్ద అధ్యయనాలపై అంతర్జాతీయ సింపోజియాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం జనవరి 8--9 మరియు జనవరి 29, 2026 తేదీలలో జరిగింది. కింగ్‌స్టన్ యూనివర్సిటీ (యూకే) సహకారంతో నిర్వహించిన ఈ సింపోజియం భారత్, యూకే, అమెరికా దేశాల పండితులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. వలసకాల ఇండో--బ్రిటిష్ సంబంధాలు, సాంస్కృతిక మార్పిడి ప్రభావాలు, లింగ ఆధారిత చరిత్రలు, దృశ్య ఆర్కైవ్స్ వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా దక్షిణ ఆసియాలో తొలిసారిగా పందొమ్మిదవ శతాబ్ద అధ్యయనాలకు అంకితమైన లినైన్టీన్త్-సెంచరీ డైవర్సిటీస్ రీసెర్చ్ నెట్‌వర్క్ (చీజణ=చీ)లిను ప్రారంభించారు. డాక్టర్ షుహితా భట్టాచార్య మరియు కింగ్‌స్టన్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఈడోయిన్ అగ్న్యూ సంయుక్తంగా ఈ నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. సింపోజియంలో ప్రముఖ పండితులు డాక్టర్ తారా పూరి, ప్రొఫెసర్ సుప్రియా చౌధురి తదితరులు పాల్గొని పరిశోధనలను ప్రదర్శించారు. వాతావరణ మార్పు, ప్రజారోగ్య అసమానతలు, లైంగిక హింస చట్టాలు వంటి సమకాలీన అంశాలకు చారిత్రక అధ్యయనాల సంబం ధాన్ని ఈ సమావేశం స్పష్టం చేసింది. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి ఈ సింపోజియం విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ, భారతీయ సంస్కృతి మరియు చరిత్రలోని సంపన్న వారసత్వాన్ని పరిశోధనల ద్వారా వెలికి తీయాలని పరిశోధకులను ప్రోత్సహించారు. 2008లో స్థాపించబడిన ఐఐటీ హైదరాబాద్ విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి రంగాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుని, మానవిక శాస్త్రాలు మరియు అంతర్జాతీయ విద్యా సహకారాల్లో తన పాత్రను మరింత బలపరుచుకుంటోంది.

# హెల్మెట్ లేని వాహనదారులకు అవగాహనా కార్యక్రమం చేపట్టిన మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గౌరీశ్వరి

**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.5 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**





తిరువూరు పట్టణంలోని మధిర రోడ్ కూడలి వద్ద శనివారం ట్రాఫిక్ భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ గౌరిశ్వరి ఈ కార్యక్రమంలో తిరువూరు మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గౌరీశ్వరి స్వయంగా పాల్గొని,హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను నిలిపి,వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై గౌరీశ్వరి మాట్లాడుతూ,హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం వల్ల కూడా ప్రాణాపాయం కలగవచ్చని, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని,హెల్మెట్ ధరించడం ద్వారా ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆమె తెలిపారు. యువత,విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను అలుసుగా తీసుకోవద్దని,తల్లిదండ్రుల ప్రాణ విలువ గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కూడా పాల్గొని, వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై వివరించారు. శిక్షలపై దృష్టి పెట్టకుండా ముందుగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ రాంబాబు,మాధవి,రవి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు విజయ సంకల్ప యాత్రకు బయలుదేరిన బిజ్వార్ భాజపా నాయకులు.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**



మక్తల్ నియోజకవర్గం.బిజెపి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా తెలంగాణ రాష్ట్రానికి పాలమూరు జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల మైదానంలో బుధవారం ఏర్పాటుచేసిన విజయ సంకల్ప సభకు విచ్చేస్తున్న సందర్భంగా మండల పరిధిలోనికి బిజ్వార్ గ్రామ భాజపా నాయకులు బుధవారం వివిధ వాహనాలలో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొల్లంపల్లి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ తనయుడు ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ ఈ సభ తెలంగాణలో రాజకీయ మార్పుకు నాంది పలికే కీలక ఘట్టంగా నిలువనుందని తెలిపారు.ఈ సభ ప్రస్తుతం తెలంగాణలో నడుస్తున్న నిర్లక్ష్య పాలనకు,ప్రజా వ్యతిరేక రాజకీయలకు ఇది గట్టి సమాధానం కానుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వానికి,బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ దిశా నిర్దేశానికి ఈ రకమైన మద్దతుగా ఈ సంకల్ప సభ నిలుస్తుందని,పాలమూరు నుంచే తెలంగాణ రాజకీయాలకు కొత్త దిశ,కొత్త ఊపిరి వచ్చే సంకల్పం వ్యక్తమవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి భాజపా వార్డు సభ్యులు నేడుగోమ్ రాఘవేంద్ర,పోలీస్ చెన్నారెడ్డి,గుడిసె రాజు, నాయకులు గుడిసె రాజప్ప,కుక్కలి వెంకటప్ప, తులసీదాస్,పత్తి ఆంజనేయులు,మహేష్ గౌడ్,ఉప్పు రాజు,ఎం. అశోక్, నవానంద్ తదితరులు తరలి వెళ్ళారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న - ఏఎంసీ చైర్మన్ రేగళ్ల అనిత



**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.5 తిరువూరు ప్రతినిధి భ్రమరాంబ**

గంపలగూడెం న్యూస్: గంపలగూడెం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన సియంఆర్ఎఫ్ చెక్కులను గంపలగూడెం టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు,ఏయంసి చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత,గంపలగూడెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి,మరియు టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలుముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన 10.03,357 రూపాయల విలువైన సియంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు నాయకులు

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ది పొందిన బాధితులు మాట్లాడుతూ అనారోగ్యంతో హాస్పిటల్స్ లో ఖర్చు పెట్టి ఆర్థికంగా చితికిపోయి ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎంపీ కేశినేని శివ నాథ్(చిన్ని) కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకోవడంతో మేము హాస్పిటల్స్ ఖర్చు చేసిన మా డబ్బులు తిరిగి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కి కృతజ్ఞతలు తెలిపారు లబ్ధిదారులుమేము సహాయం పొందడానికి సమయం గంపలగూడెం తెలుగుదేశం నాయకులకు రుణపడి ఉంటాము అని తెలిపిన లబ్ధిదారులు

# క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలిద్దాం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 04,మన మహతి న్యూస్:**




ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాలలో జువాలజీ, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ప్రస్తుత జీవన విధానంలో అనేక మార్పులు రావడం వల్ల పలువురు అతి ప్రమాదకరమైన క్యాన్సర్ బారిన పడుతున్నారని, ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవలసిన అవసరం ఉందని, అయితే ఈ వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుందన్నారు. తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవలసి ఉంటుందన్నారు. క్యాన్సర్ వ్యాధికి వయస్సుతో సంబంధం లేదని ,ఈ వ్యాధిని దేశం నుండి తరిమి వేయవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ అనిత, డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్ ,ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్ ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా.జోరుగా జనసేన పార్టీ ప్రచారం.



**మన మహతి.న్యూస్ ప్రతినిధి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీ 2 వ వార్డ్ జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి గౌడి బాల్ రెడ్డి కి గడపగడపకు జనసేన పార్టీ జెండాను పరిచయం చేయిస్తున్న జనసైనికులు వీర మహిళలు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అడ్ హక్ కమిటీ సభ్యులు కరీంనగర్ ముద్దుబిడ్డ చిట్టి మనితా రెడ్డి అక్క జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తెలంగాణ రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యుడు డాక్టర్ కలల్ మణికంఠ గౌడ్ జనసేన పార్టీ ముఖ్య నాయకులు వీర మహిళలు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనడం జరిగింది

# జి రామ్ జి ఉపాధి హామీ పథకం

**గిరిజనుల పాలిట గొడ్డలి పెట్టు-**
**రౌండ్ టేబుల్ హెచ్చరిక**
**మోహన్ సింగ్‌రాష్ట్ర అధ్యక్షులు,**
**బస్కీ నాయక్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,**
**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం**
**తెలంగాణ రాష్ట్రం.**



**హైదరాబాద్ ప్రతినిధి 4 ఫిబ్రవరి:**

సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం (ఎంజైరేగా) రద్దు-- గిరిజనులపై ప్రభావం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి విష్ణు నాయక్ పాల్గొని ముఖ్య ప్రసంగాలు చేశారు.

2005లో అప్పటి ప్రభుత్వం భారతదేశంలోని సామాన్య ప్రజల కోసం మూడు చారిత్రక చట్టాలు తీసుకొచ్చారు :

ఉపాధి హామీ చట్టం (ఎంజైరేగా)
అటవీ హక్కుల చట్టం (ఎఫ్ ఆర్ ఏ)
సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ)

ముఖ్యంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, ఆకలి, వలసలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించింది.అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేస్తూ, 90:10 నిష్పత్తిగా ఉన్న కేంద్ర నిధుల వాటాను తగ్గించి 60:40 నిష్పత్తిలో విబి- జి రామ్ జి చట్టం2025 పేరుతో రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వక్తలు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 33 కోట్ల జాబ్ కార్డులు, రాష్ట్రంలో సుమారు 65 లక్షల మంది ఈ పథకంపై ఆధారపడి జీవిస్తున్నారు.వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల గ్రామీణ పేదలకు పనిదినాలు తగ్గుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉపాధి హామీ పనులు పేదలకు వరంలా మారాయి. ఆ సంపాదనతో వారు వైద్యం, పిల్లల చదువు, పోషకాహారం వంటి నిత్యావసరాలు తీర్చుకుంటున్నారు.కానీ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న సమయంలో 40% వాటా భరించడం అనేది రాష్ట్రాలకు ఆచరణ సాధ్యం కాదని దీంతో పథకం నిర్వీర్యం చెందుతుందని, దీని వెనుక కార్పొరేట్ ప్రయోజనాలు ఉన్నాయని సమావేశంలో వక్తలు తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ఆగిపోతే ముఖ్యంగా గిరిజనులలో పేదరికం మరింత పెరిగి, విద్య, వైద్యం కూడా అందనంత దూరం అవుతాయని ఆందోళన చెందుతూ కేంద్ర నిధుల వాటాను యధాతదంగా 90 తొంబై శాతానికి పెంచి రాష్ట్రాల వాటాను 10 పది శాతానికి తగ్గించాలి అని మరియు ఉపాధి హామీల పని రోజులను 125 రోజుల నుండి 150 రోజులకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఫిబ్రవరి 12న జరుగనున్న సంఘాల ధర్నా కార్యక్రమాలకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మద్దతును ప్రకటించారు......

# గెలుపే లక్ష్యంగా.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్. మండల కేంద్రంలో. మున్సిపాలిటీ 8.వ వార్డ్ కు అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తాను. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8.వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జుట్ల అనిత .రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారం తో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా. హస్తం గుర్తుకే మన ఓటు. 8.వ వార్డ్ ప్రజలు ఆశీర్వదిస్తే మీకు రుణపడి పని చేస్తానని ఇంటింటి ప్రచారంలో ముందుకు సాగుతున్నారు... ఈ ప్రచారం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అనిల్ గాయత్రి కావలి ఆంజనేయులు.కే చెన్నయ్య గౌడ్ అశోక్ గౌడ్ ఆంజనేయులు అశోక్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సర్పంచ్ పూర్ణ



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్దతండ పంచాయతీ పరిధిలోని ఉయ్యాలబాడవా గ్రామంలో గత వారం రోజుల క్రితం నిరుపేద వృద్ధుడు వట్టం ఎర్రయ్య మృతి చెందారు.ఈ సందర్భంగా ఎర్రయ్య సతీమణి చిలకమ్మకు 50 కిలోల బియ్యం అందజేసి తన మానవత్వ సేవా సంకల్పాన్ని చాటుకున్నా సర్పంచ్ లావుడ్య పూర్ణ. ప్రతి ఒక్కరూ సాటి మనిషికి సహాయం చేయడం వల్ల పొందే ఆత్మీయ తృప్తి, వారి ఆశీర్వాదాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ సుదీర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని పూర్ణ సేవాభావాన్ని అభినందించారు.

# ఎకలవ్య మోడల్ పాఠశాలల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు ప్రత్యేక సెల్ ఏర్పాటు



**మన మహతి న్యూస్ భద్రాచలం** 2026-27 విద్యాసంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వ ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాల విద్యార్థులు సులభంగా దరఖాస్తు చేసుకునేలా ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఐదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, ఐదవ తరగతి స్టడీ సర్టిఫికేట్, రేషన్ కార్డు, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులతో పాటు రూ.100 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఏటీఈసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన హెచ్ ఎం యన్.చందు



**మన మహతి న్యూస్ పాల్వంచ** ఏటీఈసీ రాష్ట్ర అధ్యక్షులు మారుతీ రత్నాకర్ సూచనల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను ఏటీఈసీ జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం మోడల్ స్పోర్ట్స్ స్కూల్, కిన్నెరసాని హెచ్ ఎం చందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఏటీఈసీ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పండిట్, పీఈటీ పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఎస్.బాలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పి.వెంకటేశ్వర్లు, శంకర్,పీడీ బాల సుబ్రహ్మణ్యం, స్వరూపరాణి, పద్మావతమ్మ, సతీష్, భగవాన్ దాస్, రామ్ దాన్, కోటేశ్వర రావు,కృష్ణ, అంజయ్య, సుక్య విజయమ్మ, రవి, శశిజ్ఞత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ చిర్యాల ద్వారకామై వెంచర్‌లో అక్రమ కట్టడాల హవా

- అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా
- స్టిల్‌ం2 అనుమతులతో జీం2 ఇళ్లు
- వెంచర్‌ను ఆనుకొని అనుమతుల్లేని భారీ షెడ్
- టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యమా?






**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ కీసర, ఫిబ్రవరి 04:** కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ చిర్యాల ప్రాంతంలో ఉన్న ద్వారకామై వెంచర్‌లో భవన నిర్మాణ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు ఒక విధంగా తీసుకుని, కట్టడాలు మాత్రం పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.భవనాలకు స్టిల్ ప్లస్ టూ (స్టిల్‌ం2) అంతస్తులకు మాత్రమే అనుమతులు తీసుకుని, వాస్తవంగా మాత్రం గ్రౌండ్ ప్లస్ టూ (జీం2) నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్పష్టంగా స్టిల్ ఫ్లోర్‌ను కేవలం పార్కింగ్ అవసరాలకే కేటాయించాలని అనుమతి పత్రాల్లో పేర్కొన్నప్పటికీ, ఆ నిబంధనలను పూర్తిగా విస్మరించి స్టిల్ ఫ్లోర్‌లో నివాస గదులు నిర్మిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ నిర్మాణాల కారణంగా వెంచర్‌లో పార్కింగ్ సమస్య తీవ్రరూపం దాలుస్తోందని, అంతర్గత రహదారులు మరింత ఇరుకుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్లు వెళ్లలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.అదేవిధంగా ద్వారకామై వెంచర్‌ను ఆనుకొని ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ షెడ్ నిర్మాణం జరుగుతుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. సంబంధిత శాఖల నుంచి అనుమతులు లేకుండానే చేపడుతున్న ఈ నిర్మాణం భవన భద్రత, ప్రజా భద్రత పరంగా తీవ్రమైన ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ కట్టడాల విషయం అధికారులకు తెలియదా? లేక తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా? అంటూ స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ శాఖలు తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనుమతులకు మించి నిర్మించిన ఇళ్లు, అనుమతుల్లేని భారీ షెడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను సీల్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సూర్యదేవర శివప్రసాద్

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని విశ్రాంత ఉపాధ్యాయుడి గా మీ అందరికీ పరిచయం ఉన్న సూర్యదేవర శివప్రసాద్ అను నేను 38వ డివిజన్ నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కమలం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించిన యడల 38వ డివిజన్‌లో వీధి కుక్కల బెడద లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తానని,అర్హులు ఐన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తా నని,భూ భారతి ద్వార భూ సమస్యలు తక్షణం పరిష్కారం చేసే ఏర్పాటు చేస్తానని,త్రాగునీటి సమస్యకు ముగింపు గా ప్రతిరోజు కార్పొరేషన్ నీళ్ళు వచ్చే ఏర్పాటు కు కృషి చేస్తానని,వీధి లైట్లు మరియు డ్రైనేజ్ సమస్యలకు తక్షణ



చర్యలు తీసుకుంటానని,వారానికి రెండు సార్లు డ్రైనేజ్ శుభ్రం చేయిస్తానని,ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్త సేకరణ చేయించి శుభ్రమైన డివిజన్ గా మార్చడమే తన లక్ష్యం అని,నిరుద్యోగ యువతకు బ్యాంకు రుణాలు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు.నెలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం,పిల్లలకు పార్క్ మరియు మినీ ఓపెన్ జిమ్ ఏర్పాటు,అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి ప్రజలకు భద్రత కలిగిస్తా,ఇంటి పర్మిషన్ మునిసిపల్ సమస్యలుఆలస్యం లేకుండా తక్షణ పరిష్కారం చేస్తా అని ఆయన ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు.

# 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పు అందించేందుకు అవసరమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ ఫిబ్రవరి 4 ప్రతినిధి:-** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పు అందించేందుకు అవస రమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమంది రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఈఓ విజయ కుమారి, ఎల్డిఎం శివ ప్రసాద్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీ కరణలు వెంటనే జారీ చేయాలని తహసీల్దార్లను ఆదేశిం చారు.ఈ ప్రక్రియలో నమోదు నుండి జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అదే విధంగా సంబంధిత తహసీల్దార్లతో సంప్రదించి ధృవపత్రాల జారీలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్, పోస్టల్ అకౌంట్ తెరిపించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా జాప్యంలే కుండా స్థానిక విద్యార్థుల కుల, ఆదాయ ధృవీకరణలు పెండింగ్





లో లేకుండా చూడాలని అదేశించారు. పోస్టాఫీస్ లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరు మీద వంద రూపాలయలతో అకౌంట్ ఓపెన్ చేసి స్కాలర్ షిప్ కొరకు అకౌంట్ వివరాలు అనుసంధానం చేయాలని, ఈ అకౌంట్ తెరవడానికి ఆధార్, ఫోన్ నంబరు ఉంటే చాలని వివరించారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10 వతరగతి విద్యార్థులు అర్హులు మరియు కుటుంబ ఆదాయంరూ. 2.5 లక్షల లోపు ఉండాలాన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణలతో పాటు బోనఫైడ్, పాస్ పోర్టు సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్/ పోస్టల్ అకౌంట్ కలిగి ఉన్న విద్యార్థులుఈ పాస్ వెబ్ సైట్ నందు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందేహాలకు అదనపు కలెక్టర్ సలహాలు, సూచనలు అందించారు.

# కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా మళ్లీ బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట్



-ఈరోజు తెలంగాణ ట్రైబల్ స్టూడెంట్ ఫ్రంట్ అధ్యక్షులు మాలోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ జయంతి గురించి కూడా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిఎస్ఎఫ్ ఇంచార్జి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పిహెచ్డి స్కాలర్ భూక్య రమేష్ నాయక్ మరియు ఇంగ్లీష్ పీహెచ్డీ స్కాలర్ వినోద్, పొలిటికల్ సైన్స్ పీహెచ్డీ స్కాలర్ భానోత్ ఎలేందర్, సుధీర్, యాదగిరి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

మన మహతి న్యూస్

గురువారం, ఫిబ్రవరి 05, 2026

manamahatinews.com

# వాణిజ్య ఒప్పందం జరిగి 36 గంటలు దాటింది ట్రేడ్ డీల్ వివరాలేవి కేంద్రానికి కాంగ్రెస్ ప్రశ్నలు

పార్లమెంట్ సమావేశాల వేళ భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అంశం రాజకీయ దుమారం రేపుతోంది. రెండు సభలను కుదిపేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి మేరకు ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించి 36 గంటలు దాటినా, ఇప్పటి వరకు డీల్?పై పూర్తి వివరాలతో కూడిన సంయుక్త ప్రకటన వెలువడలేదని పేర్కొంది. వాణిజ్య ఒప్పందం గురించి స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ పలు ప్రశ్నలను సంధించింది.“భారత ప్రధాని మోదీ అభ్యర్థన మేరకు ఇండియా– యూఎస్ వాణిజ్య ఒప్పందం కుదిరిందని, ఇది తక్షణమే అమల్లోకి వస్తోందని ట్రంప్ ప్రకటించి 36 గంటలు అవుతోంది. అమెరికా ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై టారిఫ్‌లను భారత్ తగ్గించిందని తెలుస్తోంది. అయితే ఈ డీల్‌పై ఇంకా ఎటువంటి స్పష్టత లేదు. కనీసం ఉమ్మడి ప్రకటన కూడా లేదు. “అని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ ఆందోళనమరోవైపు భారత్?– అమెరికా మధ్య కుదిరిన



ఒప్పందంపై కాంగ్రెస్ సహా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ డీల్ వల్ల దేశంలోని రైతులు, పాడి, దేశీయ పరిశ్రమలపై పడే ప్రభావం గురించి ప్రశ్నించాయి. దేశంలోని రైతులు, పాడి పరిశ్రమకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. భారత ఎగుమతులపై 25 శాతం నుంచి 18 శాతానికి సుంకాలు తగ్గింపుపై స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అమెరికాకు చెందిన కొన్ని వస్తువులపై భారత్ సుంకాలు సున్నాకి తగ్గించిందని ట్రంప్ చేసిన ప్రకటనపైనా కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తాజాగా భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం వివరాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది.అమెరికా–భారత్‌ల మధ్య ఇటీవల ట్రేడ్ డీల్ కుదిరింది. దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ డీల్‌ను భారతదేశ వృద్ధి పథాన్ని వేగవంతం చేసే మైలురాయిగా కేంద్రం అభివర్ణించింది.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు జైషే ఉగ్రవాదుల హతం





**ఉదంపూర్:** జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో బుధవారంనాడు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పాక్‌కు చెందిన ఇద్దరు జైషే మమ్మద్ (జీవవీ) ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిలో ఒకరిని ఈ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా చురుకుగా పనిచేస్తున్న 'జైషే' టాప్ కమాండర్ అవు మావియాగా, మరొకరిని జబ్బర్ అనే ఉగ్రవాదిగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు. 'కియా' పేరతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్ చేపట్టగా, ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.అధికారుల సమాచారం ప్రకారం, జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించిన సమాచారం అందడంతో భద్రతా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. మిలిటెంట్లు కాల్పులు జరుపుతూ అక్కడి నుంచి పారిపోయారు. నిఘా డ్రోన్ వారిని ఒక గుహలో దాక్కుకున్నట్టు గుర్తించడంతో భద్రతా బలగాలు చుట్టుముట్టి కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.గుహ మొదట్లో ఒక ఉగ్రవాది, గుహలోపల మరొక ఉగ్రవాది మృతదేహాలను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. వారి నుంచి ఒక ఎం–4 కార్బైన్, ఒక ఏకే–47 రైఫిల్, మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# లోక్‌సభ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 04:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. బడ్జెట్‌పై రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. దాంతో బుధవారం సైతం సభ పలుమార్లు వాయిదా పడింది. ఈ రోజు ఉదయం సభ ప్రారంభమైన వెంటనే భారత్ – అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చి జరగాలంటూ విపక్ష పార్టీల సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దాంతో మధ్యాహ్నం 12.00 గంటలకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.విపక్ష సభ్యులంతా పార్లమెంట్ మెట్ల మీదకు చేరుకుని.. ప్లకార్డులు పట్టుకుని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఇక పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విలేకర్లతో మాట్లాడుతూ.. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాసిన లేఖకు తాము సమాధానం ఇచ్చామన్నారు.కానీ ఆయన ఏకపక్షంగా మాట్లాడుతున్నారంటూ రాహుల్ తీరుపై కిరణ్ రిజిజు మండిపడ్డారు. సభ 12.00 గంటలకు ప్రారంభమైంది. సభలో సభ్యుల తీరు మారలేదు. భారత్, అమెరికా ఒప్పందంపై కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ



మంత్రి పియూష్ గోయల్ మధ్యాహ్నం 2.00 గంటలకు సభలో సమాధానం ఇస్తారని ప్రకటించిన అనంతరం సభను వాయిదా వేశారు.మళ్లీ సభ ప్రారంభమైన అనంతరం మంత్రి పీయూష్ గోయల్ భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై సభలో మాట్లాడారు. విపక్ష సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ప్లకార్డులు ప్రదర్శించారు. దాంతో సాయంత్రం 5.00 గంటలకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.మరోవైపు రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ ఈ రోజు అంటే.. బుధవారం లోక్‌సభలో ధన్యవాదాలు తెలపనున్నారు. ఇంకోవైపు ప్రధాని సభకు వస్తే.. ఆర్మీ మాజీ చీఫ్ నరవణె రాసిన పుస్తకాన్ని ఆయనకు తాను స్వయంగా అందజేస్తానని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఆ పుస్తకాన్ని పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీ ప్రదర్శించారు. ప్రధాని మోదీ భయపడ్డారని.. ఈ రోజు ఆయన సభకు రారంటూ రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు.నరవణె పుస్తకంలోని అంశాలపై చర్చించాలంటూ మంగళవారం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఆయనకు మద్దతుగా 8 మంది ఎంపీలు స్పీకర్ ఎదుట నిరసనకు దిగారు. ఆ క్రమంలో కాగితాలను చించి స్పీకర్‌పైకి వారు విసిరారు. ఈ నేపథ్యంలో సదరు ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేసిన విషయం విదితమే

# మణిపుర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత



**మణిపుర్ :**మణిపుర్‌లో రాష్ట్రపతి పాలన ముగిసింది. ఈ మేరకు రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ గెజిట్ విడుదల చేసింది. మణిపుర్ నూతన సీఎంగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ సాయంత్రం 6గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.

# ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

**న్యూఢిల్లీ:** మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకం వివాదం చెలరేగిన వేళ ప్రధాని నరేంద్ర మోదీకి స్వయంగా ఆ బుక్‌ను అందజేస్తానని వెల్లడించారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ. 2020లో భారత్–చైనా సరిహద్దు వివాదం సమయంలో ప్రధాని మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తిం చలేదని మండిపడ్డారు. డోక్లాం ప్రతిష్టంభన బాధ్యతను అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణెపైకి నెట్టేశారని విమర్శించారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఆ సమయంలో రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్‌ను చేతిలో పట్టుకున్నారు.చైనా దురాక్రమణపై భారత సైన్యం మాజీ అధిపతి ఎంఎం నరవణె రాసిన బుక్‌ను ప్రధాని మోదీకి అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయన్నారు. “ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్?నాథ్ చెప్పారు. దేశంలోని ప్రతి యువకుడు ఈ పుస్తకం ఉందని గమనించాలి. లద్దాఖ్‌లో ఏం



జరిగిందో నరవణె పూర్తి వివరాలను ఈ బుక్‌లో రాశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన బుక్ భారత్‌లో ప్రచురించడానికి ప్రభుత్వం అనుమతించడం లేదు. ఈ బుక్ విదేశాల్లో ప్రచురితమైంది.” అని రాహుల్ స్పష్టం చేశారు.“ ప్రధాని మోదీ బుధవారం లోక్‌సభకు వస్తారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే మోదీకి సభకు వస్తే నేను నేరుగా వెళ్లి ఆయనకు నరవణె రాసిన పుస్తకాన్ని ఇస్తాను. తద్వారా ఆ పుస్తకాన్ని చదివి మోదీ నిజాలను తెలుసుకుంటారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె రాసిన బుక్ లద్దాఖ్‌లో జరిగిన ఘటనలను వివరిస్తుంది. దీనిని ముఖ్యంగా దేశంలోని యువత చదవాలి. కైలాష్ రిడ్జ్ ప్రాంతంలో చైనా దళాలు, వారి ట్యాంకుల మోహరింపు గురించి ఈ బుక్‌లో నరవణె హైలెట్ చేశారు. “––రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్ష నేతచైనా ట్యాంకులు కైలాష్ రిడ్జ్ వద్దకు చేరుకున్నప్పుడు అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణె వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సంప్రదించారని రాహుల్ తెలిపారు. అప్పుడు నరవణెకు రాజ్‌నాథ్ సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. ఆ తర్వాత నరవణె విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను సంప్రదించారని, అప్పుడూ స్పష్టమైన స్పందన రాలేదన్నారు. అందుకే ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె తన పుస్తకంలో తాను ఒంటరినయ్యాని రాసుకొచ్చారు. అంటే మోదీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేదని అర్థం. ప్రధాని మోదీ ఈ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలి. లద్దాఖ్ ప్రతిష్టంభన సమయంలో తన పాత్రను దేశ ప్రజలకు వివరించాలి. దేశానికి జాతీయ భద్రత విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం.” అని రాహుల్ పేర్కొన్నారు.

# పార్లమెంట్ ప్రజాస్వామ్య దేవాలయం- చర్చకు భయం ఎందుకు- కేంద్రంపై ప్రియాంక గాంధీ ఫైర్



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సమావేశాల వేళ అధికార పక్షం తీరుపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాల సమయంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం భయపడుతుంది కాబట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని సభలో మాట్లాడనివ్వడం లేదన్నారు. పార్లమెంటు అనేది ప్రజాస్వామ్య దేవాలయమని, అక్కడ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తే అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా పార్లమెంట్ ఎంపీల సస్పెన్షన్? గురించి కూడా ప్రియాంక ప్రస్తావించారు. 'కొత్తగా ఏం జరిగింది? ఈ విధంగా జరగడం ప్రతి సమావేశంలోనూ మీరు చూస్తున్నారు. ఈ సమస్య కేవలం ప్రతిపక్ష నాయకులను మాట్లాడనివ్వకపోడం మాత్రమే కాదు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి సంబంధించిన ప్రాథమిక సమస్య. పార్లమెంట్ ఒక దేవాలయం. ఇక్కడ ఎవరైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు”

# బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**బంగాల్ : బంగాల్**లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ు×=) ప్రక్రియపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టు వేదికగా తీవ్ర స్పందించారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్?ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజలను ఎస్?ఐఆర్ పేరుతో బుల్డోజ్ చేస్తున్నారని విమర్శించారు. బుధవారం ఎస్?ఐఆర్ అంశంపై సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ స్వయంగా తన ధర్మాసనం ముందుకు వచ్చి వాదనలు వినిపించారు. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి ఇలా నేరుగా కోర్టులో వాదనలు వినిపించడం అత్యంత అరుదైన విషయం. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేంద్ర



ఎన్నికల సంఘానికి, బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 9వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.“బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారు. అసోం రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ఏ నిబంధనలు పాటించారు? అక్కడ పాటించిన ప్రమాణాలను ఇక్కడెందుకు పాటించడం లేదు? మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు. ఇప్పటికే ఎన్నికల సంఘానికి నేను ఆరు లేఖలు రాశాను. అయినా స్పందన లేదు” అని ఆమె ధర్మాసనానికి వివరించారు. విచారణ ముగిసే సమయంలో, తన వాదనలు వినిపించే అవకాశం ఇచ్చినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలిపారు.1.36 కోట్ల మందికి నోటీసులుమమత తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ కోర్టుకు గణాంకాలను సమర్పించారు. “రాష్ట్రంలో 'లాజికల్ డిస్క్రిపెన్సీ' లేదా సాంకేతిక లోపాల పేరుతో ఏకంగా 1.36 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. తల్లిదండ్రుల పేర్లలో చిన్న చిన్న తేడాలు ఉన్నాయని, వయసు వ్యత్యాసం తక్కువగా ఉందనే సాకుతో ఓట్లు తొలగిస్తున్నారు. ఫిబ్రవరి 14తో ఈ ప్రక్రియ ముగుస్తుంది.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు. ముగ్గురిపై కాంగ్రెస్ సస్పెన్షన్.

## - సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల కమిటీ కీలక నిర్ణయం.



**సంగారెడ్డి, ఫిబ్రవరి 04,మన మహత న్యూస్.....**సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన ముగ్గురు నాయకులను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడం మరియు పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడటం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ ఎన్నికల కమిటీ తెలిపింది. 29వ వార్డులో కాంగ్రెస్ కండువా వేసుకుని ఇతర పార్టీలకు ఓట్లు వేయిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సునీల్ జై కుమార్, పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా నిలబడడంతో ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశారు.అలాగే 30వ వార్డులో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కౌన్సిలర్ నవాత్ నాగరాజును కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.ఇక యూత్ కాంగ్రెస్‌లో పనిచేస్తున్న ఒక అనామకుడు పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా 18వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుండటంతో, పార్టీకి నష్టం కలిగించే చర్యల కారణంగా అతడిని యూత్ కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేసినట్లు కమిటీ తెలిపింది.ఈ ముగ్గురిపై సస్పెన్షన్ నిర్ణయాన్ని సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల కమిటీ సభ్యులు తోపాజి అనంత్ కిషన్, రఘు గౌడ్, జార్జ్, బొంగుల రవి ప్రకటించారు.సల్మాన్ మాలిక్,యూత్ కాంగ్రెస్ నాయకుడు.

# నా నేతృత్వంలోనే ప్రభుత్వం ఏర్పాటు

**చెన్నై:**అన్నాసమాధి వద్ద శశికళ ప్రకటనచెన్నై: అసెంబ్లీ ఎన్నికల తర్వాత తన నేతృత్వంలోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పటి నుంచి రాష్ట్రంలో 'అమ్మ పాలన' మళ్లీ ఆరంభమవు తుందని మాజీ ముఖ్యమంత్రి జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు శశికళ వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం మెరీనాబీచ్‌లో మాజీ ముఖ్యమంత్రి అన్నాదురై సమాధి వద్ద తన అనుచరులతో కలిసి నివాళు లర్పించారు.ఆ సందర్భంగా ఆమె అనుచరులంతా 'ద్రోహులను, శత్రువులను ఓడించి శశికళ నాయకత్వంలో అధికారంలోకి వస్తాం' అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న విలేఖరులు శశికళ దగ్గరకు వెళ్లి సొంత పార్టీ పెట్టబోతున్నారా? అని ప్రశ్నించగా, తమ శత్రువులు ఎవరో, ద్రోహులు ఎవరో రాష్ట్ర



ప్రజలందరికీ తెలుసునని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన నేతృత్వంలో అమ్మ ప్రభుత్వం ఏర్పడుతు ందని,అది ఎలా జరుగనుందో త్వరలోనే అందరూ చూస్తారని నర్మగర్భంగా బదులిచ్చారు. అన్నాడీఎ ంకే అవినీతి పార్టీ అని టీవీకే నేత విజయ్ విమర్శి ంచడం గర్హనీయమన్నారు. రాష్ట్రంలో అన్నాడీఎంకే పాలన ఎలా సాగిందో ప్రజలందరికీ తెలుసునని, ప్రస్తుతం ప్రజలంతా మళ్ళీ 'అమ్మ పాలన' ఎప్పుడొస్తుందా? అని ఎదురుచూస్తున్నారని శశికళ వెల్లడించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com